


దేశీయ క్యాబ్
భారత్ ట్యాక్సీ

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 242 గురువారం18 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

### ద్రౌపది ముర్మును స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటీ సిఎం



**హైదరాబాద్,డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు మిగతా 2లో...

# కాంగ్రెస్‌దే పైచేయి

## పంచాయతీల్లో అత్యధిక స్థానాలు కైవసం

### ఇదే ఊపుతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు

### 22న కొత్త సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం -ప్రశాంతంగా మూడోవిడత పోలింగ్



**హైదరాబాద్‌డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో జరిగిన పోలింగ్‌లో అన్నింటా హస్తం హవా కొనసాగింది. రాష్ట్రంలో మొత్తం12,728 సర్పంచ్ స్థానాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఇందులో 22 స్థానాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. రెండు స్థానాలపై కోర్టు స్టే విధించింది. 1,207 స్థానాలు ఏకగ్రీవం కాగా 11,497 స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగతా 2లో...

## సొంత గడ్డపై ఉన్నట్లుంది

### మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

### సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది

### ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం





**న్యూఢిల్లీ,డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరపున స్నేహపూర్వక సోదరభావ శుక్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. మిగతా 2లో...

## మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

### రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి లోకేశ్




**అమరావతిడిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన మిగతా 2లో...



## ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

2లో.

## రాష్ట్రంలో కొత్త డిస్కంకు సర్కార్ ఆమోదం

### ఉత్తర్వులు జారీ చేసిన ఇంధన శాఖ

### ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌కు ఆదేశం

### సబ్సిడీలు, రైతుల ఉచిత విద్యుత్‌కు కట్టుబడి ఉన్నాం

### జీవోలో స్పష్టం చేసిన ప్రభుత్వం



## పార్లమెంటులో మూడు కీలక బిల్లుల ఆమోదం

### వ్యతిరేకించిన ప్రతిపక్షాలు..ఆందోళన

### విస్తృత పరిశీలనకు పంపాలని డిమాండ్

### తిరస్కరించిన అధికార పక్షం

### బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డీఐ బిల్లు కూడా..



**న్యూఢిల్లీ డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** పార్లమెంటు ఉభయ సభల్లో మూడు కీలక బిల్లులను కేంద్రం ఆమోదించింది. ఉపాధి హామీ చట్టం %-% 2005 సవరణ, వీబీ జీ రామ్ జీ బిల్లు, పౌర అణుశక్తి రంగాన్ని ప్రయివేటీకరించే శాంతి బిల్లులను బుధవారం ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే అధికార పక్షం ఆమోదింపజేసుకుంది. రాజ్యసభలో ప్రతిపక్షాల నిరసనల మధ్య బీమా రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) ను అనుమతిస్తూ బిల్లును ఆమోదించారు. మిగతా 6లో...

# ఆ ఐదుగురు బిఆర్‌ఎస్ సభ్యులే

## అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు

### ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు

### తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్‌ఎస్ సభ్యులే



**హైదరాబాద్,డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మిగతా 2లో...

## పల్లె ప్రజల తీర్పు..

## కాంగ్రెస్ పతనానికి నాంది!

### అధికార పక్షానికి 50 శాతం సీట్లు దక్కడం చరిత్రలో లేదు.. పల్లెల్లో చిచ్చుపెట్టిన రేవంత్‌కు జనం బుద్ధి చెప్పారు

### బీఆర్‌ఎసకు ఇది సామాన్య విజయం కాదు. చరిత్రలో నిలిచిపోతుంది.. ఫలితాలతో సీఎంకు ముచ్చెమటలు పట్టాయి

### మా కార్యకర్తలపై దాడులు తెగబడేవారికి బుద్ధి చెబుతాం: కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో పల్లె ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణంగా పంచాయతీ ఎన్నికలు అధికార పక్షానికి ఏకపక్షంగా ఉంటాయని, అయితే ముఖ్యమంత్రి, కాలికి బలపం కట్టుకొని తిరిగినా.. మంత్రులు మోహరించినా సగం సీట్లు సాధించడానికి కాంగ్రెస్ తంటాలు పడిందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో సీఎం రేవంత్‌రెడ్డికి ముచ్చెమటలు పట్టాయన్నారు.



# సొంత గడ్డపై ఉన్నట్లుంది

(మొదటి పేజి తరువాయి)

తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరపున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

### ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు రాష్ట్రపతి

(మొదటి పేజి తరువాయి)

ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

## మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

(మొదటి పేజి తరువాయి)

శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ.2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. బుధవారం ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడాశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌దే పైచేయి

(మొదటి పేజి తరువాయి)

మూడు విడతల్లోనూ కాంగ్రెస్ మెజార్టీ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 6,822 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 3,518 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 703 చోట్ల, ఇతరులు 1,654 స్థానాల్లో విజయం సాధించారు.నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ సహా 28 జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిక్యాన్ని చాటింది. ఆ పార్టీ బలపర్చిన అభ్యర్థులు పెద్దఎత్తున గెలుపొందారు. సిద్దిపేట, కుమరంభీం ఆసిఫాబాద్, మెదక్, రంగారెడ్డి, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆ పార్టీ మద్దతుదారులు గట్టి పోటీ ఇచ్చారు. రెండో విడతలో నిర్మల్ జిల్లాలో అనూహ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వెనక్కి నెట్టి బీజేపీ మద్దతుదా రులు మెజార్టీ స్థానాలను దక్కించుకున్నారు. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ స్థానాలను దక్కించుకోగా, బీఆర్ఎస్ రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 53, బీఆర్ఎస్ 27.5, బీజేపీ 5.5, ఇతరులు 14 శాతం స్థానాలను దక్కించుకున్నారు. సర్పంచ్ స్థానాల్లో గణనీయ మైన స్థానాలు దక్కించుకున్న నేపథ్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. సర్కార్ మౌఖిక ఆదేశాల మేరకు అధికారులు తగిన కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.తుది విడత పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకుంది. మొదటి, రెండో విడతల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని ఊపు మీదున్న ఆపార్టీ.. చివరి విడతలోనూ సత్తా చాటింది. బుధవారం జరిగిన పోలింగ్‌లో 3,752 సర్పంచ్ స్థానాలకు 12,652 మంది, 28,410 వార్డు స్థానాలకు 75,618 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 1,948 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 1,017 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 197 చోట్ల, ఇతరులు 417 స్థానాల్లో విజయం సాధించారు. నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ మొదలగు 25 జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిక్యాన్ని చాటింది.

# ఆ ఐదుగురు బీఆర్ఎస్ సభ్యులే

(మొదటి పేజి తరువాయి)

మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# పార్లమెంటులో మూడు కీలక బిల్లుల ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

ఈ బిల్లుల ఆమోద సమయంలో కేంద్రంపై నిరసన తెలుపుతూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. 'ఉపాధి' సవరణ బిల్లుపై కేంద్రం మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చర్చకు ప్రవేశపెట్టగా, ప్రతిపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లుతో గ్రామీణ ఉపాధి రంగం కుదేలవుతుందని, వలసలు పెరిగి గ్రామీణాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని విమర్శించారు. వీటితో పాటు రాష్ట్రాలపై అదనపు భారం కూడా పడుతుందని నొక్కి చెప్పారు.ఈ బిల్లును విస్తృత పరిశీలన కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ), సెలక్ట్ కమిటీలకు పంపాలని వారు డిమాండ్ చేశారు. పౌర అణుశక్తి బిల్లుపై ఆ శాఖ మంత్రి జితేంద్ర సింగ్ చర్చకు ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. ఈ రంగం ప్రయివేటు గుత్తాధిపత్యానికి వెళ్తుందని, అదానీ, అంబానీ, టాటా, జిందాల్ వంటి కార్పొరేట్లకు లాభం, జాతీయ భద్రకు ముప్పు వాటిల్లుతుందని ధ్వజమెత్తాయి. ఈ బిల్లును కూడా జేపీసీకి పంపాలని డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌ను తిరస్కరించిన కేంద్రం, తనకున్న సంఖ్యా బలంతో ఏకపక్షంగా ఆమోదించుకుంది.మరో వైపు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తూ బిల్లును చర్చకు ప్రవేశపెట్టారు. ఈ బిల్లు దేశ బీమా రంగాన్ని చిన్నాభిన్నం చేస్తుందని, ఈ రంగంపై విదేశీ శక్తుల ఆధిపత్యం పెరుగుతుందని ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు. దేశ ప్రయోజనాలకు విఘాతం కలగడంతో పాటు ఎల్ఐసీ వంటి కోట్లాది మంది పాలసీదారులున్న సంస్థలపై ప్రత్యక్ష ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వాడుకలో లేని 71 చట్టాల రద్దు లేదా సవరణకు సంబంధించిన బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టగానే మిగిలిన బిల్లుల తరహాలోనే ఆమోదించుకున్నారు. ఉభయ సభల్లో ప్రతిపక్ష నేతలు చేసిన డిమాండ్లను తిరస్కరిస్తూనే కేంద్రం ఏకపక్షంగా తన సంఖ్యా బలంతో బిల్లులను ఆమోదించుకుంది.

# పల్లె ప్రజల తీర్పు..

## కాంగ్రెస్ పతనానికి నాంది!

(మొదటి పేజి తరువాయి)

అధికార పార్టీ ఇంత తక్కువ స్థానాలకు పరిమితం కావడం, ప్రదాన ప్రతిపక్షం ఇన్ని పంచాయతీలను గెలవడం గతంలో ఎన్నడూ లేదన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ మోసాలు, వైఫల్యాలపై తెలంగాణ పల్లె ప్రజలు మోగించిన జంగ్ సైరన్ అని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి రెండేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారని, హామీలు అమలు చేయకుండా.. రైతాంగాన్ని ఇబ్బంది పెట్టారని, పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టారని ఆరోపించారు. రెండేళ్లలో హామీలు అమలు చేయకుండా, పల్లెల్లో రాజకీయ హింసను తెచ్చిన కాంగ్రెసకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ తీర్పు తర్వాత రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ మరింత పతనం కాక తప్పదన్నారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగాన్ని, బల ప్రయోగాన్ని, హింసను ఎదుర్కొని, తమ పక్షాన నిలబడి పోరాడే బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులకు ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. ఇది సామాన్య విజయం కాదని, చరిత్రలో నిలిచిపోయే పోరాటమని, ఈ యుద్ధంలో సైనికుల్లా పోరాడిన ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు సలాం చేస్తున్నానన్నారు. అరాచక కాంగ్రెసను, రేవంత్‌రెడ్డిని మట్టి కరిపించేందుకు గులాబీ శ్రేణులు చేసిన అలుపెరగని పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్న ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో సమాధానం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కాగా బీఆర్ఎసపార్టీ ప్రధాన కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో బుధవారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆపార్టీ నేతలు సీహెచ్ రాకేశ్‌కుమార్, తలసాని సాయికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు.

# ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం

## అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు

హైదరాబాద్, **(జర్నలిస్టు జర్నీ న్యూఁడిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** నలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉ ండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే



ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృధ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

# రాష్ట్రంలో కొత్త డిస్కంకు సర్కార్ ఆమోదం

## ఉత్తర్వులు జారీ చేసిన ఇంధన శాఖ

హైదరాబాద్**డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో మూడో విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త డిస్కమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు ఇందన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ బుధవారం జీవో నెంబర్ 44 విడుదల చేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ఇందన శాఖ చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంల పరిధి ఎక్కువగా ఉండటం, విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డిస్కంల ఆర్థిక కష్టాలను తీర్చేందుకు మూడో డిస్కం ఉపయోగ పడుతుందని సర్కార్ భావిస్తోంది. ఈ క్రమంలోనే మూడో డిస్కం ఏర్పాటుకు సంబందించి ప్రభుత్వం విధివిదానాలను ప్రకటించింది.

మూడో డిస్కం ఏర్పాటకు సూచించిన విధివిధానాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎస్పీడీసీఎల్) నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్) ప్రభుత్వం ఆదేశించింది. ఎల్‌టీ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, వినియోగదారులు, స్మార్టు మీటర్ హోల్డర్లు, మానవ వనరులను మూడో డిస్కంకు కేటాయించాలని పేర్కొంది. సరిహద్దుల నిర్ధారణ, టీజీ జెన్కో, ఇంటర్-స్టేట్ సోలార్, సీజీఎస్, ఐపీపీలతో ఎస్పీడీసీఎల్‌కు 70.55, ఎన్పీడీసీఎల్‌కు 29.45 శాతం ఉన్న పవర్ పర్చేస్ అగ్రిమెంట్‌కు అనుగుణంగా మూడో డిస్కంకు విద్యుత్ కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలని సూచించింది. మూడో డిస్కంకు 600 ఇంజినీర్లు, 1,000 ఆర్టిజన్లు, ఓఅండ్ఎం స్టాఫ్, 340 మంది అడ్మినిస్ట్రేషన్ సిబ్బందిని కేటాయించాలని ప్రభుత్వం సూచించింది. మూడో డిస్కం అమల్లోకి వచ్చేనాటికి వాటి ఆస్తులు, అప్పుల ఆధారంగా ప్రత్యేక బ్యాలెన్స్ షీట్‌ను సిద్ధం చేయాలని జీవోలో ప్రభుత్వం పేర్కొంది.

సబ్సీడీలన్ని మూడో డిస్కం పరిధిలోకే

వ్యవసాయానికి, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను అందించే పథకాలన్ని మూడో డిస్కం పరిధిలోకి తీసుకు రానున్నారు. ఇందుకు సంబంధించిన తాజాగా ప్రతిపాదించిన విధివిదానాలకు అనుగునంగా బదిలీ చేయనున్నారు. బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించకపోవడంతో రెండు డిస్కంలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త విద్యుత్ ముసాయిదా బిల్లుకనుగుణంగా రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సంస్కరించే చర్యల్లో బాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ -2843) ఖమ్మం జిల్లా నాయకులు



**ఖమ్మంబ్యూరో/డిసెంబర్17 (జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ -2843) ఖమ్మం జిల్లా నూతన కమిటీ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఎన్నికైన విషయాన్ని తెలియజేస్తూ, జిల్లా కలెక్టర్ కి నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. అనంతరం ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయడం, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా మంజూరు వంటి అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకురావాలంటే జర్నలిస్టులకు భద్రతతో పాటు సంక్షేమం కూడా అవసరమని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమైతే పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత చేరువగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జర్నలిస్టులు ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధులని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల మేరకు సాధ్యమైన పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మీడియా సహకారం ఎల్లప్పుడూ అవసరమని ఆయన తెలిపారు. ఈ భేటీలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా సెక్రటరీ నానబాల రామకృష్ణ , కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వీ. సామ్రాట్ గుప్తా, కార్యవర్గ సభ్యులు ఉపేంద్ర, శ్రీధర్, మధు, కే. నాగకృష్ణ , ఎం. కిరణ్, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో సత్తా దాటిన కోడూరి ఉమాదేవి



**తల్లాడ/డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలో గొల్లగూడెం గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అందరూ నాకు సహకరించినందుకు కృతజ్ఞతలు గొల్లగూడెం ప్రజలు ఈ నమ్మకంతో నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించారు నేను ఎన్నికల్లో చేసిన వాగ్దానాన్ని దైవసాక్షిగా నిర్వాచగలరు, వారికి మద్దతుగా నిలిచిన వారికి మద్దతుగా నిలిచిన దంపతులకు మద్దతుగా నిలిచిన గ్రామ ప్రజలు వారికి ఒక పట్టణం పట్టడం జరిగిందని ఈ ఒక్క విజయాన్ని ప్రజలకే అంకితం చేస్తూ గ్రామ ప్రజలు ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్న సర్పంచ్ అభ్యర్థి సర్పంచ్ , వార్డు నెంబర్లకుఈ ఎన్నికల్లో గెలుపుకు ముఖ్య కారుకులు నారపోగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కీలక పాత్ర పోషించిన గ్రామ ప్రజల అంత సపోర్ట్ తోనే మంచి విజయం సాధించిన గ్రామానికి మంచి పనులు చేకూర్చానని గ్రామ ప్రజలకు అండగా నిలుస్తానని వారు చెప్పడం జరిగింది,

# యథాలకుంట గ్రామ పంచాయితీ సర్పంచ్ గా తాటి ఈశ్వరి....




**సత్తుపల్లి/డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):**యతలకుంటా గ్రామ పంచాయితీ కి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు విజయం సాధించటం జరిగింది. మొత్తం 8 వార్డులకు గాను కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులు 6 వార్డు లలో విజయం సాధించడం జరిగింది. రెండు వార్డులలో బి ఆర్ ఎస్ బలపరచిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థిని తాటి ఈశ్వరి తన సమీప ప్రత్యర్థి పై సుమారు 184 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్ బలపరచిన వార్డు మెంబర్ లు 1 వార్డు డీ.రామకృష్ణ,2 వార్డు కొడెం కుమారి,4 వార్డు బండి లక్ష్మి,5 వార్డు గుర్రం శ్రీకాంత్,6 వార్డు బట్టు మధుసూదన్ రెడ్డి (ఉపసర్పంచ్), 7వార్డు రమాదేవి, ప్యానల్ ఘనవిజయం సాధించడం జరిగింది.

# విద్యార్థులకు వరం లైన్స్ క్వెస్ట్ కార్యక్రమం.

## - లైన్స్ క్వెస్ట్ మాస్టర్ ట్రైనర్ రేణుక. - సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2 రోజులు శిక్షణ కౌమార దశలో లైన్స్ క్వెస్ట్ కీలకం. - విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేత.




**సత్తుపల్లి/డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** లయన్స్ క్వెస్ట్ అనేది ఒక అంతర్జాతీయ విద్యా కార్యక్రమం. ఇది ప్రధానంగా విద్యార్థుల్లో నైతిక విలువలు, జీవన నైపుణ్యాలు , వ్యక్తిత్వ వికాసం , నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం తదితర విలువలు పెంచడానికి 40 సంవత్సరాల క్రితం ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలోలయన్స్ క్వెస్ట్ రూపొందించబడిందని లయన్స్ క్లబ్ గ్లోబల్ ఎక్స్టెన్షన్ టీం( జిఈటి) మందపాటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గోగడ రమేష్,ప్రిసైడింగ్ అధికారి పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు జరిగిన శిక్షణ బుధవారంతో ముగిసింది.

స్థానిక కేపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్వెస్ట్ శిక్షకురాలు కొండపల్లి రేణుక మాట్లాడుతూ కౌమార దశలో గల విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. విలువలతో కూడిన విద్య, జీవన నైపుణ్యాలు విద్యార్థుల సర్వతో ముఖ అభివృద్ధి ధ్యేయంగా ఉపాధ్యాయులకు రోజులపాటు శిక్షణ నిర్వహించారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలనే లక్ష్యంతో... అనేక సంవత్సరాలుగా టీచర్లకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం ,స్నేహ సంబంధాలు, కుటుంబ సంబంధాలు పెంపొందించడానికి శిక్షణ కార్యక్రమం తమకు దోహద పడిందని శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి మాట్లాడుతూ... విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తయారు చేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, లైన్స్ క్లబ్ బాధ్యులు ఎం. ఎస్. ఎన్ .వి రమణ,జంగా సత్యనారాయణ, పెనుగొండ రమేష్, మంద పాటి చెన్నారెడ్డి, కేపీఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కిరణ్ తదితరులు ఈ శిక్షణకు సహకరించిన రేణుక, ప్రభాకర్ రెడ్డి, రవి లను ఘనంగా సత్కరించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలు, కౌమార దశ విద్యార్థుల బోధనకు అవసరమైన పుస్తకాలను విద్యాసంస్థల వారికి లయన్స్ క్లబ్ వారు ఉచితంగా అందజేశారు

# ఘనంగా పెన్షనర్స్ డే



**రాయపర్తి/డిసెంబర్ 17(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలో మండల పెన్షన్ సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లు,ఫ్యామిలీ పెన్షనర్లు తుమ్మల ఎల్లయ్య, పెదవుని ప్రేమనిల,సోమలక్ష్మి,మురలచారి లను సంఘం అధ్యక్షుడు ఎండి ఉస్మాన్,ప్రధాన కార్యదర్శి రావుల భాస్కరరావు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్ నకార ఆధ్వర్యంలో పెన్షనర్లు గౌరవప్రదంగా బ్రతికేందుకు 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టులో సాధించిన ఘనవిజయం స్పూర్తిదాయకమైనదని పెన్షనర్లకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు ఆకుల నరేందర్ రావు ఎండి రహీం ప్రేమలీల భాగ్యలక్ష్మి ఉప్పు రామ్మూర్తి తదితర సీనియర్ పెన్షనర్లు పాల్గొన్నారు

# కుల రాజకీయాలకు కళ్లెం

## - ఐక్యతే ధర్మసాగర్‌కు దిశానిర్దేశం




**ధర్మసాగర్ డిసెంబర్ 17 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో కుల రాజకీయాలు మరోసారి తెరపైకి వచ్చాయి. స్వాతంత్ర్యం నాటి నుంచి కుల, మతాలకు అతీతంగా కలిసి జీవిస్తూ సామాజిక సమరసతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన ధర్మసాగర్ గ్రామంలో ఇటీవలి పరిణామాలు కలకలం రేపుతున్నాయి. కొందరు స్వార్థ రాజకీయ నేతలు కావాలని వర్గ బేధాలను రెచ్చగొడుతూ గ్రామ ప్రశాంతతను భంగం చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

ముఖ్యంగా కొందరు బీసీ వర్గాలకు చెందిన నాయకుల చర్యల వల్ల మొత్తం బీసీ వర్గాలకే చెడు పేరు వస్తోందన్న ఆవేదన గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతోంది. రాజకీయ లాభాల కోసం బీసీ%--%బీసీ మధ్యనే చిచ్చు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది సామాజిక ఐక్యతకు తీవ్ర నష్టం కలిగిస్తోందని పెద్దలు హెచ్చరిస్తున్నారు. బీసీ సమాజం చరిత్రపరంగా ఐక్యంగా పోరాడిన వర్గమని, అలాంటి సమాజాన్ని అపఖ్యాతిపాలు చేయడం సరికాదని వారు స్పష్టం చేస్తున్నారు. ధర్మసాగర్‌లో రాజకీయ చైతన్యానికి కమ్యూనిస్టు పార్టీలే పునాది వేశాయన్నది ఎవరికీ తెలియని విషయం కాదు. రైతులు, కార్మికులు, కూలీలు, పేద ప్రజలను సంఘటితం చేసి హక్కుల కోసం పోరాడే స్పృహను గ్రామానికి పరిచయం చేసింది కమ్యూనిస్టు ఉద్యమమేనని స్థానిక మేధావులు గుర్తు చేస్తున్నారు. కులం కాదు, వర్గమే ప్రామాణికమన్న ఆలోచనతోనే ధర్మసాగర్ ఎన్నో ఉద్యమాలను చూసిందని వారు చెబుతున్నారు.

అయితే ప్రస్తుతం కొందరు నాయకులు రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, ప్రజాస్వామ్య స్పూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు దగ్గరపడగానే కుల బేధాలను రెచ్చగొట్టి ఓట్ల రాజకీయాలు చేయడం ప్రమాదకర ధోరణి అని మేధావులు హెచ్చరిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్ట పరిధిలో రాజకీయాలు సాగాలి తప్ప వర్గాల మధ్య ద్వేషాలు రెచ్చగొట్టడం ప్రజాస్వామ్యానికి హానికరమని వారు స్పష్టం చేస్తున్నారు.

ఎన్నికల వరకే రాజకీయ పోటీ పరిమితం కావాలని, ఎన్నికల అనంతరం గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఒక్కటిగా పనిచేయాలన్నదే ప్రజల ఆకాంక్షగా మారుతోంది. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక సమస్యలపై సమిష్టి పోరాటం అవసరమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. కుల రాజకీయాల వల్ల అభివృద్ధి అజెండా పక్కకు నెట్టబడుతోందన్న ఆవేదన కూడా వ్యక్తమవుతోంది.

మండల కేంద్రంగా ఉన్న ధర్మసాగర్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలంటే కులాలకు అతీతంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని పెద్దలు సూచిస్తున్నారు. అన్నదమ్ముల్లా, అక్కచెల్లెళ్లలా కలిసి జీవించిన చరిత్ర ఉన్న ఈ గ్రామం మళ్లీ అదే బాట పట్టాలన్నదే అందరి ఆకాంక్ష. కుల రాజకీయాలకు కళ్లెం వేసి, ఐక్యతను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగితేనే ధర్మసాగర్ భవిష్యత్తు బంగారమవుతుందన్న విశ్వాసం గ్రామ ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

# అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజానీకం




**తల్లాడ/డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో పంచాయతీ ఎన్నికల బరిలో శీలం కోట రెడ్డి శివ పార్వతి దంపతులు బలపరిచిన కిన్నెర వెంకట కృష్ణవేణి 214 ఓట్లు మెజారిటీతో ప్రత్యర్థి వరపర్ల అనిల్ కుమార్ మీద విజయం సాధించారు. అనంతరం ఉపసర్పంచి ఎన్నుకున్నారు ఉపసర్పంచి అభ్యర్థిగా కోడూరు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అభివృద్ధికి పట్టం కట్టిన ఈ ఎన్నికల నిర్వహణ ప్రజా శ్రేయస్సు కోసం ముందడుగు వేస్తారని ప్రజలు మనసూర్తిగా నమ్ముతున్నారు. ఈ కార్యక్రమంలో కోటా రెడ్డి అభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే



**రాయపర్తి/డిసెంబర్ 17(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల నూతనంగా ఎన్నికైన మండలంలోని మహబూబ్ నగర్ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ చెన్నబోయినా రవి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సోమవారం క్యాంప్ కార్యాలయంలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి లను వారు శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండ్లి మొగిలి, సీనియర్ నాయకులు ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందుల భగవాన్, మేడ ఉప్పయ్య, వార్డ్ మెంబర్లు లావణ్యసురేందర్, ఎస్ డి మైనుద్దీన్,గూడ రాజు, తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ మద్దతుగా నిలిచిన

## మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు






**తల్లాడ/డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలో ,రామచంద్రాపురం కొత్త వెంకటగిరి, వెంగన్నపేట,గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తోట రామారావు సర్పంచిగా78 ఓట్లు మెజార్టీతోని గెలుపొందారు కొత్త వెంకటగిరి సర్పంచ్ అభ్యర్థి దీవె ల వెంకటేశ్వరావు,550 ఓట్లతో విజయం సాధించారుబిల్లుపాడు పంచాయతీ సర్పంచ్ ఎలుక కృష్ణవేణి,విజయం డంక మోగించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు జక్కంపూడి కృష్ణమూర్తి ఆశీస్సులతో మేము ఈ విజయాన్ని సాధించామని కాంగ్రెస్పార్టీ అండగా నిలిచినజక్కంపూడి కిషోర్ , మూడు గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నుండి వచ్చే నిధులను సక్రమంగా నిర్వహిస్తానమన్నారు. ఈ కార్యక్రమంలో రెగల రామారావు, శ్రీనివాసరావు, సామినేని రామ్ అప్పారావు, గిరిశాల సత్యనారాయణ, నాగేశ్వరరావు, వజీర్ ,లక్ష్మయ్య, బేగ్ నాగుల్ మేరా, తెలుగుదేశం పార్టీ నాయకుడు నారపోగు ప్రసాద్ బాబు, రాంబాబు, శరత్ బాబు, గ్రామ ప్రజలందరికీ మూడు గ్రామాల ప్రజలు భారీ ఎత్తు మెజార్టీ అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

# ఎమ్మెల్యే కాదన్న గెలిచి చూపించాం..!

### -అసలైన కాంగ్రెస్ వాదులుగా నిలబడ్డాం...! -సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుస్తాం..

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి.





**బయ్యారం/డిసెంబర్ 17(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలంలో ప్రజల తీర్పుతో కాంగ్రెస్ వాదులను గెలిపించి చూపించామని,ఎమ్మెల్యే కాదన్న దుర్మార్గుల పక్షాన ప్రచారం చేసిన పంచాయతీ ఎన్నికలలో గెలిచామని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత నేత రేలా రాజిరెడ్డి ఇంటి వద్ద మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేలా ఆగిరెడ్డి అధ్యక్షతన పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లు వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందరరేగా మాజీ ఎంపీపీ పిసిసి రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్ మాట్లాడుతూ కులాల పేరుతో మతాల పేరుతో పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా పోట్లాడిన నాయకులను ఓడించాలని చూశారని, ఆ పాచిక పారకుండా ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని అన్నారు. ఈ నెల 14న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను ఓడించాలని ఎన్నో కుట్రలు పన్నారని, పోలీసులతో ఇండ్లలో సోదాలు నిర్వహించి, అభ్యర్థులను ఫోన్లలో భయభ్రాంతులకు గురి చేశారని అయినా బెదరకుండా ప్రజలు అసలైన కాంగ్రెస్ నాయకులను గెలిపించారని అన్నారు. భూ కబ్జాలు,రియల్ ఎస్టేట్ మాఫియా చేసే వారి మాటలు విని ఎమ్మెల్యే అసలైన నాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకులే కాదని మండలంలో ప్రచారం చేయడం సిగ్గుచేటని,ఇప్పటికైనా



ఎమ్మెల్యే కోరం కనకయ్య తన బుద్ధి మార్చుకొని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే నాయకులను గుర్తించాలని, లేనియెడల వారి ఉనికికే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసమే పనిచేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే మా ధ్యేయమని,ఎన్ని ఇబ్బందులు పెట్టిన అదరక బెదరక ప్రజల కోసమే పని చేస్తామని వాగ్దానం చేశారు. ఓటర్లే దేవుళ్ళని,బూతులు మాట్లాడే నాయకులు బూతులలోనే ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారని,ఓటరు దేవుళ్లను ప్రశంసించారు. సిపిఐ, సిపిఎం పార్టీలు,కాంగ్రెస్ నాయకులతో పొత్తు పేరు చెప్పుకొని వారి అడుగులకు మడుగులకు వత్తారని అన్నారు. పది సంవత్సరాల నుండి పనిచేసిన అసలైన కాంగ్రెస్ నాయకులని మండలంలో ఓడించాలని కుట్రలు పన్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. బయ్యారం సర్పంచ్ గా గుగులో శాంతి,జగ్గుతండ సర్పంచ్ గా బొల్లి జయంతి వెంకటక ృష? లను గెలిపించారని,బయ్యారం పంచాయతీలో ఏడు వార్డులు,జగ్గు తండా పంచాయతీలో ఆరు వార్డులు గెలుపొంది బయ్యారం ఉప సర్పంచ్ గా ఏనుగుల ఉమా,జగ్గు తండా ఉప సర్పంచ్ గా గుంజా వీరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య మా గెలుపు పట్ల వ్యతిరేకంగా ఉన్నారని దీనిపై రాష్ట్ర పిసిసికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రులకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు క లిసి తమ ఆవేదన తెలుపనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని కోరారు. రాబోయే ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ జెండా మండలంలో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలో కులాల రాజకీయాలు మాని,అందరి కులం మనదేనని అందరం ఐక్యంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. రెండు పంచాయతీల విజయంలో మహిళల ముఖ్య పాత్ర పోషించారని,ఈ గెలుపులో నాయకులు మాడే బాబు, నామ బాబురావు,గుంజ శివ,కొండపల్లి లక్ష్మి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,రెంటాల ఇంద్రారెడ్డి,నందగిరి భద్రయ్య, పెద్దినేని వెంకటేశ్వరరావు,తగిర సత్తిరెడ్డి గెలుపు బాటలో ముఖ్యపాత్ర వహించారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు పంచాయతీల వార్డు సభ్యులు సునీత,బట్టు ఉమ, భానోత్ అజయ్,పెద్దినేని శాంత,ఎట్టి సరిత ,వట్టం సావిత్రి,కాంద్రాతి రాకేష్,స్వాతి,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో

## సత్తా చాటిన కోడూరి ఉమాదేవి



**తల్లాడ/డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలో గొల్లగూడెం గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అందరూ స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కోడూరి ఉమాదేవి కి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గొల్లగూడెం ప్రజలు నమ్మకంతో నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించారు నేను ఎన్నికల్లో చేసిన వాగ్దానాన్ని దైవసాక్షిగా చేస్తానని, వారికి మద్దతుగా నిలిచిన వారికి మద్దతుగా నిలిచిన దంపతులకు, మద్దతుగా నిలిచిన గ్రామ ప్రజలు వారికి ఒక పట్టణం పట్టడం జరిగిందని ఈ ఒక్క విజయాన్ని ప్రజలకే అంకితం చేస్తూ గ్రామ ప్రజలు ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు నూతన సర్పంచ్ , వార్డు నెంబర్లు. ఈ ఎన్నికల్లో గెలుపుకు ముఖ్య కారుకులు నారపోగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కీలక పాత్ర పోషించినఎస్సీ ,బీసీ, సామాజిక వర్గానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి కోడూరి ఉమా దేవి గెలుపుకు ప్రధాన పాత్ర పోషించిన. బీ రెడ్డి గోపి రెడ్డి ,టిడిపి. దుండే టి కేశవ రెడ్డి . కాపా వెంకటేశ్వరావు మాజీ సర్పంచ్ నారపోగు వెంకటేశ్వరావు . ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఇస్నేపల్లి. అశోక్. ఇస్నేపల్లి వీరయ్య ఎమ్మార్పీఎస్. అభిరామ్ ఐఏఎస్అకాడమీ అధినేత. విలాసగరం అభిరామ్, గ్రామ ప్రజల అంత సపోర్ట్ తోనే మంచి విజయం సాధించిన గ్రామానికి మంచి పనులు చేకూర్చానని గ్రామ ప్రజలకు అండగా నిలుస్తానని హామీలు ఇచ్చారు.

### ముద్దునూరు గ్రామ నూతన సర్పంచ్ గా

## యరమల రామ్మోహన్ రెడ్డి

**తల్లాడ/డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం ముద్దునూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా యరమల రామ్మోహన్ రెడ్డి తమ సమీప అభ్యర్థి నల్లబోతు పద్మావతి పై 93 ఓట్లు మెజారిటీ తో గెలుపొంది, సర్పంచ్ బోర్డు ను స్వాధీనం చేసుకున్నారు.



ఇప్పటివరకు జరిగిన ముద్దనూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీని సాధించిన విజేతగా నిలిచినారు. ఈ సందర్భంగాయర్రమల రామ్మోహన్ రెడ్డి కి స్వాగతం పలికారు.

మీ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి జరగాలని, ప్రజలందరూ సోదరబావంతో కలిసి మెలిసి జీవించాలని, గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

### గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం

### తూప్రాన్ మండల సర్పంచ్‌లోతో హరీష్ రావు



సిద్దిపేట,**డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# దేశీయ క్యాబ్ భారత్ ట్యాక్సీ

### జనవరి 1నుంచి ఢిల్లీలో ప్రారంభం





**న్యూఢిల్లీ,డిసెంబర్17(జర్నలిస్ట్ వార్త):** ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఆ తర్వాత ఈ యాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేనున్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చని తెలిపింది.

# వారణాసి సెట్స్‌కు వస్తా

## రాజమౌళితో హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్

'వారణాసి' మూవీ సెట్‌కు వచ్చి షూటింగ్ చూడవచ్చా? అని హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ మన తెలుగు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళిని కోరారు. కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన విజువల్ వండర్ 'అవతార్'. ఇప్పటికే రెండు భాగాలు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'అవతార్' టీమ్ భారత్‌లో వినూత్నంగా ప్రచారానికి తెర తీసింది. దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా కొంత మంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. అనంతరం జేమ్స్ కామెరూన్, రాజమౌళి వీడియో కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. సినిమా మేకింగ్, పాత్రల తీరు తెన్నుల గురించి ఒకరితోనొకరు చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వారణాసి' మూవీ ప్రస్తుత పరిస్థితి గురించి రాజమౌళిని కామెరూన్ అడిగి తెలుసుకున్నారు. ఏడాదిగా షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ ఉందని రాజమౌళి వివరించారు. 'వారణాసి' షూటింగ్, సెట్స్ చూడాలని ఉందన్న కామెరూన్.. 'వచ్చి చూడవచ్చా' అని అడిగారు. ఈ మాటతో రాజమౌళి తెగ సంబరపడిపోయారు. 'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం.




మా 'వారణాసి' టీమ్ మాత్రమే కాదు. మొత్తం సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని రాజమౌళి అనగా, 'పులులతో ఏదైనా షూట్ ప్లాన్ చేస్తుంటే చెప్పు' అని కామెరూన్ సరదాగా అనడంతో నవ్వులు వెల్లివిరిశాయి. సెకండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకుని తాను కొన్ని సీన్స్ తీస్తానని కామెరూన్ చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. 'అందరి కంటే ముందు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చూడటం నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. మూవీలో సీక్వెన్స్, విజువల్స్, పాత్రలు తీర్చిదిద్దిన విధానానికి హ్యాట్సాఫ్. మూవీ చూస్తున్నప్పుడు థియేటర్‌లో చిన్న పిల్లాడిలా అయిపోయాను. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు వెంటాడాయి. ముఖ్యంగా కథానాయకుడు జేక్ నైతికంగా డైలమాలో పడే సన్నివేశాలు, అతడు తీసుకునే నిర్ణయాలు ఇందులో మరింత అద్భుతంగా చూపించారు. ఇంతకు మించి ఎక్కువ మాట్లాడితే స్పాయిలర్ అవుతుంది. అవతార్ ఫ్రాంఛైజీ వెండితెరకు ఒక బెంచ్ మార్క్ అని కొనియాడారు.




## ఓటీటీలో ఆకట్టుకుంటున్న కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కాంత . సెల్వమణి సెల్వరాజ్ డైరెక్షన్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 14న విడుదలైంది. తమిళంలో కాంత చిత్రానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావాన్ని చూపించడంలో విఫలమైంది. తెలుగులో మాత్రం ఈ చిత్రాన్ని బోరింగ్‌గా ఫీలయ్యారు. ఈ మూవీ ఓటీటీలో మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇటీవలే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ప్లిక్స్‌లో పలు ప్రధాన భాషల్లో విడుదలైంది కాంత. తాజా అప్‌డేట్ ప్రకారం కాంత చిత్రానికి ఓపెనింగ్ వీకెండ్‌లో 1.1 మిలియన్ వ్యూస్‌తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఓటీటీలో విడుదలైన ఫస్ట్ వీకెండ్‌లో 1 మిలియన్ వ్యూస్ అధిగమించిన 17వ కోలీవుడ్ సినిమాగా కూడా నిలిచింది కాంత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. సముద్రఖని, రానా కీలక పాత్రల్లో నటించారు. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు.

## యువదర్శకుడు కెకె కన్నుమూత




టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. యువ దర్శకుడు కిరణ్ కుమార్ (కేకే) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఆయన మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కిరణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కేజేక్యూ: కింగ్.. జాకీ.. క్వీన్' చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. తన కలల ప్రాజెక్ట్ థియేటర్లలోకి రావడానికి ముందే దర్శకుడు మరణించడం చిత్ర బృందాన్ని మరియు అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కిరణ్ కుమార్ 2010లో కింగ్ నాగార్జున హీరోగా తెరకెక్కిన 'కేడి' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ సినిమా అప్పట్లో స్టైలిష్ మేకింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. నాగార్జున లాంటి పెద్ద హీరో తనకు అవకాశం ఇవ్వడం వల్లే తాను దర్శకుడిగా ఎదగగలిగానని కిరణ్ కుమార్ ఎప్పుడూ కృతజ్ఞతతో ఉండేవారు. ఇండస్ట్రీలో ఆయనను అందరూ 'కేకే' అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. కాగా.. కిరణ్ కుమార్ మృతి పట్ల టాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటులు, దర్శకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రతిభావంతుడైన దర్శకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

## ఏఐ ఆధారిత చెత్తను ప్రోత్సహించవద్దు



ప్రముఖ సినీ నటి శ్రీలీల సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ విజ్ఞప్తి చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో స ృష్టిస్తున్న అసభ్యకరమైన, నిరాధారమైన కంటెంట్‌ను దయచేసి ఎవరూ ప్రోత్సహించవద్దని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఆమె ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు."టెక్నాలజీని వినియోగించుకోవడానికి, దుర్వినియోగం చేయడానికి చాలా తేడా ఉంది. సాంకేతికత జీవితాన్ని సులభతరం చేయడానికే కానీ, సంక్లిష్టం చేయడానికి కాదని నేను భావిస్తాను" అని శ్రీలీల తన పోస్టులో పేర్కొన్నారు. ఈ రంగంలో ఉన్న ప్రతీ అమ్మాయి కూడా ఎవరో ఒకరికి కూతురు, సోదరి, స్నేహితురాలు అని గుర్తుంచుకోవాలని అన్నారు. తాము సురక్షితమైన వాతావరణంలో ఉన్నామనే భరోసాతోనే చిత్ర పరిశ్రమలో పనిచేయాలని కోరుకుంటున్నామని తెలిపారు.తన పని ఒత్తిడి, షెడ్యూళ్ల కారణంగా ఆన్‌లైన్‌లో జరుగుతున్న చాలా విషయాలు తన ద ృష్టికి రాలేదని, శ్రేయోభిలాషులు చెప్పడంతోనే ఈ విషయం తెలిసిందని శ్రీలీల వివరించారు. ఫేక్ కంటెంట్ పరిణామం తనను తీవ్రంగా కలచివేసిందని, మానసికంగా కుంగదీసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనలాగే తోటి నటీనటులు కూడా ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందరి తరఫున తాను మాట్లాడుతున్నానని అన్నారు. ఈ వ్యవహారాన్ని ఇకపై సంబంధిత అధికారులు చూసుకుంటారని ఆమె స్పష్టం చేశారు.గత అక్టోబర్‌లో మరో ప్రముఖ నటి ప్రియాంక అరుళ్ మోహన్ కూడా తనపై వచ్చిన ఏఐ ఫేక్ ఫోటోల గురించి ఇదే విధంగా స్పందించారు. ఏఐని తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడానికి కాకుండా, స ృజనాత్మకతకు వాడాలని ఆమె కోరిన విషయం తెలిసిందే.




## ఆస్కార్ రేసులో భారతీయ చిత్రం

# 'హోమ్‌బౌండ్'

భారతీయ చలనచిత్ర పరిశ్రమకు మరో అరుదైన గౌరవం దక్కింది. నీరజ్ ఘైవాన్ దర్శకత్వంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా ప్రధాన పాత్రల్లో నటించిన 'హోమ్‌బౌండ్' చిత్రం ప్రతిష్ఠాత్మక 98వ అకాడమీ అవార్డుల (ఆస్కార్) రేసులో నిలిచింది. ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో ఈ సినిమాను షార్ట్‌లిస్ట్ చేసినట్లు అకాడమీ ప్రకటించింది.ఈ ప్రకటన వెలువడిన వెంటనే చిత్ర నిర్మాత కరణ్ జోహార్ సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకున్నారు. "హోమ్‌బౌండ్ ప్రయాణం పట్ల నేను ఎంత గర్వంగా, సంతోషంగా ఉన్నానో మాటల్లో చెప్పలేను. మా ఫిల్మోగ్రఫీలో ఇంతటి ముఖ్యమైన సినిమా ఉండటం ఒక గౌరవం" అంటూ ఆయన భావోద్వేగభరితమైన నోట్ రాశారు. కేన్స్ నుంచి ఆస్కార్ షార్ట్‌లిస్ట్ వరకు ఈ ప్రయాణం అద్భుతమని, తమ కలలను నిజం చేసిన దర్శకుడు నీరజ్ ఘైవాన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. 98వ అకాడమీ అవార్డుల కోసం మొత్తం 12 విభాగాల్లో ఎంపికైన చిత్రాల జాబితాను అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విడుదల చేసింది. అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో 'హోమ్‌బౌండ్' చిత్రంతో పాటు అర్జెంటీనా, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, స్పెయిన్ వంటి దేశాల చిత్రాలు కూడా పోటీలో ఉన్నాయి. ఆస్కార్ తుది నామినేషన్లను 2026 జనవరి 22న ప్రకటించనుండగా, మార్చి 15న అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది.



## మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బ్జడెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.